# రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## మన ఊరు - మన భద్రత - మన బాధ్యత కార్యక్రమంలో సీపీ సాయి చైతన్య








బోధన్, బతుకమ్మ :ప్రమాదాలకు గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలనే ఉద్దేశంతో అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య అన్నారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బోధన్ డివిజన్ పరిధిలో కొత్తగా ఎన్నికైనటువంటి గ్రామ సర్పంచ్ లు, కౌన్సిలర్ లతో మన ఊరు - మన భద్రత - మన బాధ్యత అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. నిజామాబాద్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బోధన్ లోని లయన్స్ క్లబ్ లో మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి సీపీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర డిజిపి ఆదేశాల మేరకు అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. వ్యవసాయదారులు రోడ్డు పై ధాన్యం ఆరబెట్టినప్పుడు భద్రత కోన్లు, లేదా బకెట్ పెట్టి స్టిక్కర్లు అంటించాలని, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మొబైల్ ఫోన్ల వాడకం నిషేధం అని అన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటించాలని, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు వాహనాల మధ్య తగినంత దూరం ఉండేటట్లు చూడాలన్నారు. యువత ఆన్లైన్ బెట్టింగ్ కు దూరంగా ఉండాలని, డ్రగ్స్ కు బానిస కాకుండా ప్రతీ ఒక్కరు వారిని గమనిస్తూ ఉండాలని హెచ్చరించారు. 2020 సంవత్సరంలో కరోనా ఫేస్ 1, ఫేస్ 2 లో జిల్లా వ్యాప్తంగా దాదాపు 200 మంది మృతి చెందారని, కానీ 2025 సంవత్సరంలో రోడ్డు ప్రమాదాల వలన దాదాపు 302 మంది మృతి చెందారని, జిల్లా వ్యాప్తంగా 47 మంది హత్య చేయబడ్డారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ ఏసిపి శ్రీనివాస్, సైబర్ క్రైమ్ ఏసీపీ వెంకటేశ్వరరావు, ట్రాఫిక్ ఏసిపి మస్తాన్ అలీ, బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మ శరత్ రెడ్డి, వైస్ చైర్మన్ ఇలియాస్, బోధన్ టౌన్ ఎస్.హెచ్.ఓ వెంకటనారాయణ, బోధన్ రూరల్ సిఐ విజయబాబు, రుద్రూర్ సిఐ కృష్ణ, బోధన్ ఎం.వి.ఐ శ్రీనివాస్, ఎన్.ఎస్.సి ఎగ్జిక్యూటివ్ మెంబర్ సాంబశివరావు, ఎన్.ఎస్.ఈ మెంబర్స్ దుష్యంత్, కొడాలి కిషోర్, బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్, బోధన్ టౌన్ ఎస్ఐ మనోజ్, రెంజల్ ఎస్ఐ చంద్రమోహన్, కోటగిరి ఎస్ఐ సునీల్, సర్పంచ్ లు, కౌన్సిలర్ లు, వార్డు మెంబర్ లు, ప్రజలు, పోలీస్ కళా బృందం సభ్యులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు బీమా యోజన చెక్కుల అందజేత



రుద్రూర్, బతుకమ్మ : రుద్రూర్ మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన కింద ఇద్దరు లబ్ధిదారులకు వచ్చిన చెక్కులను మంగళవారం బ్యాంక్ మేనేజర్ శ్రీ విద్య అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్యాంకు లో రెండు రకాల బీమా పథకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. జీవనజ్యోతి బీమా యోజన కింద సంవత్సరానికి రూ.436 చెల్లించాల్సి ఉం టుందని, ప్రమాద బీమా సురక్ష బీమా యోజన కింద రూ.20 చెలిస్తే ప్రమాద బీమా ప్రయోజనాలు పొందవచ్చని వివరించారు. ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ కోరారు. ఈ కార్యక్రమంలో బోధన్ చేనేత సంఘం అధ్యక్షుడు మోత్కూరి నారాయణ, విట్టలేశ్వర ఆలయ కమిటీ అధ్యక్షుడు చిదుర వీరేశం, బ్యాంకు మిత్ర ఈ. నాగరాజు, ఫీల్డ్ ఆఫీసర్ ఎస్. శ్రేయ, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి



ఎల్లారెడ్డి, బతుకమ్మ :కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి డివిజన్ కేంద్రంలో సోమవారం విషాద ఘటన చోటుచేసుకుంది. స్థానిక బస్టాండ్ నుంచి బయటకు వస్తున్న ఆర్టీసీ బస్సు, రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అరుణ్ (40) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. ఘటనతో ప్రాంతంలో ఒక్కసారిగా విషాద వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తూ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అరుణ్ మృతితో ఆయన కుటుంబ సభ్యులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు.



## జిల్లా పోలీస్ సిబ్బందికి యూనిఫామ్ ఆర్టికల్స్ పంపిణీ చేసిన సీపీ




నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ :ట్రాఫిక్ సిబ్బందికి, పోలీసు సిబ్బందికి అవసరమైన కూలింగ్ గ్లాసులు, యూనిఫామ్ ఆర్టికల్స్ ను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర డిజిపి కార్యాలయం నుంచి అందిన ఈ సామాగ్రి ని సీపీ చేతుల మీదుగా మంగళవారం పోలీస్ సిబ్బందికి అందజేశారు. ట్రాఫిక్ డ్యూటీలో పనిచేస్తున్న సిబ్బంది ఆరోగ్యం, భద్రత దృష్ట్యా ఈ సామగ్రి ఎంతో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డి.సి.పి (ఏఆర్) రామచంద్రరావు, రిజర్వ్ ఇన్స్ పెక్టర్ ధరణి కుమార్, వెల్ఫేర్ ఆర్.ఐ సతీష్, ట్రాఫిక్ సిఐ ప్రసాద్, ట్రాఫిక్ రిజర్వ్ ఇన్స్ పెక్టర్ వినోద్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన మహిళ పీఎస్ సిఐ, ఎస్సైలు

### క్రిమినల్ కేసులో నోటీసుల జారీ కోసం రూ.60 వేల లంచం డిమాండ్




వికారాబాద్, బతుకమ్మ : పోలీస్ స్టేషన్ లలో లంచాలు తీసుకుంటుంటే తామేమి తక్కువ తినలేదని మహిళ పోలీసులు కూడా అమ్యామ్యాలకు ఎగబడ్డారు. స్టేషన్ బెయిల్ కోసం లంచం తీసుకున్న సిఐ, ఎస్సైలను ఏసీబీ అధికారులు కేసులు నమోదు చేసి అరెస్టు చేశారు. ఈ సంఘటన మంగళవారం వికారాబాద్ జిల్లాలో జరిగింది. వికారాబాద్ మహిళ పోలీస్ స్టేషన్ సిఐ సరోజ, ఎస్సైల రాణిలు స్టేషన్ బెయిల్ కేసులో లంచం తీసుకోగా విచారణలో తేలడంతో ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. వికారాబాద్ మహిళ పోలీస్ స్టేషన్ లో ఒక వ్యక్తి కుటుంబ సభ్యులపై అతని భార్య ఫిర్యాదు చేసింది. మహిళ పోలీస్ స్టేషన్ అధికారులు ఈ మేరకు ఆరుగురిపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో స్టేషన్ బెయిల్ ఇవ్వాలంటే ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున ఇవ్వాలని రూ.60 వేలు ఇస్తేనే నోటీసులతో సరిపెడుతామని, లేకపోతే అరెస్టు చేస్తామని బెదిరింపులకు దిగారు. బాధితులు బ్రతిమాలడంతో రూ.40 వేలకు బేరం కుదిరింది. బాధితుడు గతంలోనే రూ.20 వేలు అప్పగించారు. మళ్లీ మహిళ పోలీస్ స్టేషన్ సిఐ, ఎస్సైలు లంచం కోసం డిమాండ్ చేయడంతో ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి విచారణ జరుపడంతో సిఐ సరోజ, ఎస్సై రాణిలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

## లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



భిక్కనూరు, బతుకమ్మ :భిక్కనూరు మండలంలో పలువురికి లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే కాటిపల్లి రమణారెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం పేదింటి ఆడపడుచు తల్లిదండ్రులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు మండలంలో 77 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో సునీత ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి పశువైద్యాధికారి దేవేందర్ బిజెపి మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సిద్ధ రామేశ్వరనగర్ సర్పంచ్ జనగామ రాణి లక్ష్మి దేవునిపల్లి సర్పంచ్ లింగారెడ్డి మండల బిజెపి నాయకులు ఉన్నారు.


## ప్రభుత్వం, ప్రజలు పాడి,

# పంటలను సుఖ సంతోషంగా ఉంచాలి

### స్టేట్ కోఆపటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి



కమ్మర్ పల్లి,బతుకమ్మ :రాష్ట్ర ప్రభుత్వాన్ని, ప్రజలను, పాడి, పంటలను శ్రీ లక్ష్మి నృసింహస్వామి చల్లంగా ఉంచి, సుఖ సంతోషంగా ఉంచాలని కోఆపరేటివ్ యూనియన్ కార్పొరేషన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి కోరారు. మంగళవారం కమ్మర్ పల్లి మండలంలోని నల్లూరు గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీలక్ష్మినృసింహస్వామి ఉత్సవాల్లో పాల్గొన ఆయన ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఆయనకు సంకల్పం, ర్చన చేసి హారతినిచ్చి ఆశీర్వాదించారు. శేష వస్త్రంతో ఆయన్ని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను అభయ, ఆయురారోగ్యంతో, ఐశ్వైశ్వర్యాలతోఉంచాలని ఆయన కు ఆభగవంతుణ్ణి కోరుకొన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మరపల్లి మండల ప్రెసిడెంట్ సుకెట రవి, బుచ్చి మల్లయ్య, నలూరు ఉపసర్పంచ్ ప్రసాద్, రాజేంద్ర నగర్ సర్పంచ్ ప్రవీణ్,కొత్తూరు ధ్యాగ నర్సారెడ్డి, తీపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మునీర్ రమేష్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## లోవోల్టేజ్ సమస్యకు పరిష్కారం...



భిక్కనూరు, బతుకమ్మ : భిక్కనూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల దగ్గర ఉన్నటువంటి ట్రాన్స్ఫార్మర్ కు ఏ బి స్విచ్ లేకపోవడంతో ఆ కాలానికి లోవోల్టేజ్ సమస్యలు ఎదురవుతున్నాయని గ్రామసభలో బీజేపీ మండల అధ్యక్షుడు ఉప్పరి రమేష్ ట్రాన్స్కో అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు మంగళవారం ఏఈ సంకీర్త్ ట్రాన్స్ఫార్మర్ కు మరమ్మత్తులు చేసి లోడ్ బ్యాలెన్స్, లోవోల్టేజ్ సమస్యను పరిశీలించారు. త్వరలోనే ఏ బి స్విచ్ లను ను ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైన్ మెన్ మాణిక్యం, వేణు ఉన్నారు.